# స్వర్ణ తెవీని ప్రేమ

## శ్రీమతి హైమ

ఒకప్పుడు ప్రేమ వస్తుందంటే నాకెంతో ఆనందంగా వుండేది.

ప్రతీ సాయంత్రం, నాతో కలిసి మొక్కలకు నీళ్ళుపడుతూ, చిరుగాలికి దరహాసాలు పలికే మల్లె మొగ్గలా కబుర్లుచెప్పే ప్రేమ అంటే, అప్పట్లో నాకు చాలా ఇష్టంగా వుండేది.

అలాని ఇప్పుడు, ఆమెపట్ల ఇష్టంలేదని కాదు. వుంది. అయితే అప్పటి ఇష్టంలో ఇష్టమే వుండేది.

ఇప్పుడు ప్రేమ వస్తుందంటే, ఇష్టంకన్నా భయమెక్కువైంది.

ప్రేమకూ నాకూ మధ్య స్నేహానికి వయసు ఒకటిన్నర సంవత్సరాలు. ఒకటిన్నర సంవత్సరం క్రితం, మా ఇంటి ఎదురుగా వుండే పచ్చమేడలో పైభాగాన అద్దెకు దిగారు ప్రేమావాళ్ళు.

అనకూడదు కానీ ప్రేమ తల్లిదండ్రులు కొంచెం రిజర్వ్‌డ్‌గా, మరి కొంచెం ఘాటుగా చెప్పాలంటే గర్విష్టుల్లా కన్పిస్తారు చూట్టానికి. అంతేకాకుండా వాళ్ళకి, అలా మా కాంపౌండ్‌వాల్ మీద నుండి ఎదురుగా ఉండే ఆ పచ్చమేడ పైభాగాన వున్న కిటికీపై వాలేవి. ఎందుకంటే అక్కడ ప్రేమ నిలుచుని వుండేది. నావైపే చూస్తూ, అనే అనుకునే వాణ్ణి మరి. అప్పట్లో ఆమె పేరు తెలియదు.

నాకు, నా తోటలోని ఓ పూలరెమ్మ హఠాత్తుగా ఎగిరి, అక్కడి ఆ కిటికీకి అతుక్కున్నట్లుగా ఫీలయ్యేవాడిని. అప్పుడప్పుడూ ఆ అమ్మాయిని చూసి నవ్వాలని చాలా గాఢంగా అనిపించేది. అయితే అప్పటికే ఆ అమ్మాయి తల్లిదండ్రులతో జరిగిన అనుభవంవలన, ఆ ప్రయత్నాన్ని బలవంతాన ఆపుకునే వాణ్ణి. నా నవ్వుకు వాయిదా అయితే వేసేవాణ్ణే గానీ, ఆమె గానీ ఒకవేళ నవ్వితే, వెంటనే బదులు నవ్వటానికి నేను సర్వవేళలా సిద్ధపడి వుండేవాణ్ణి.

'కో'యని ఆమె పిలుస్తే చాలు, కోకో యని పలికే కోయిలలా వుండేది నా మనసు. ఇదంతా ప్రేమావాళ్ళు వచ్చిన కొత్తలోని విషయం.

**ఎందుకో తెలియదు కానీ, ఈ అమ్మాయి, ఎప్పుడో ఎక్కడో నేను పోగొట్టుకున్న దేనిలానో అనిపిస్తోంది. అది... ఇదీ అని చెప్పుకోలేక పోతున్నాను. ఇద్దరి మధ్యా ఆలోచనా విధానం ఒక్కలాగ వుంటే— వాళ్ళ మధ్య ...**

చుట్టుపక్కల వాళ్ళతో స్నేహసంబంధాలు పెట్టుకోవడం ఇష్టంలేనట్లుగా వుంది. అది ఇష్టంలేక పోవటమో లేక భార్యాభర్తలిద్దరూ ఉద్యోగాలు చేస్తున్నారు కనుక, టైముండకో లేక అలసిపోయి రావడంవలనో అర్థం కాలేదు. ఆ విషయం తెలిసికోవటానికన్నట్లుగా నేను ఒకటి, రెండుసార్లు వాళ్ళు వీధిలో నాకెదురైనప్పుడు, నేను వాళ్ళ మొహాలవైపు చూస్తూ, పలకరింపుగా నవ్వబోయాను. అయితే వాళ్ళు మహాసీరియస్‌గా—

నవ్వటమనేదో గొప్ప నేరమైనట్లు

ఆ మహా నేరాన్ని చేసిన నేను, ఒక దోషిని అన్నట్లుగా నావైపు ఓ సీరియస్ చూపు చూసేసి ముందుకు సాగిపోయేరు. అంతే ఆ దెబ్బతో నాకూ అభిమానమనిపించి, వాళ్ళ విషయం ఆలోచించటం మానేసాను. మానేసాననే అనుకున్నాను. అయితే ఈ మనసు వుంది చూసారూ, అసలు మాట వింటే అది మనసెందుకవుతుంది?! ఆ మనసు నాకు తెలియకుండా నాకళ్ళనెప్పుడు వశపర్చుకుందో, నాకు నిజంగా తెలియదు. అందువల్ల నా చూపులు నాకు చెప్పకుండా అలా...

"ఆ మావిపై నుండి ఆమె కూ... కూ అంటే
ఈ మావిపై నుండి ఈమె కూ... కూ అంటూ
ఏమి బాసలు చేతురే కోయిలా—?' అని సన్నగా కూనిరాగం తీస్తూ— ఓ సాయంత్రపు వేళ, అలవాటుగా మొక్కలకు నీళ్ళు పడ్తున్నాను. అప్పుడూ గేటుదగ్గర శబ్దమై వెనుతిరిగి చూసాను.

పరమ ఆశ్చర్యం!!!

ఎదురింటి మేడమీది అమ్మాయి, సంశయంగా గేటు దగ్గర నిలబడివుంది.

"పడమటి సంధ్యారాగం. కుడి ఎడమల కుసుమ పరాగం" విజయవాడ ఆకాశవాణి కాస్తా వివిధ భారతిలోకి జంప్ చేసినట్లుగా, నా గొంతు ట్యూను మారిపోయింది. ఇంకా నయం

"మానస వీణా మధుగీతం" అనకుండా, ముందే చెప్పినట్లుగా నా అనుమతికోసం చూడని నాకళ్ళే రమ్మని పిలిచాయో లేక—

పెదవిపై విరునవ్వే ఆహ్వానగీతాన్ని ఆలపించిందో నాకైతే స్పృహలేదుగానీ, ఆ అమ్మాయి నా ఆహ్వానాన్ని అందుకున్నట్లుగా గేటు తీసుకుని లోపలికి వచ్చి మరల వెనుతిరిగి గేటు మూసేసింది.

తర్వాత నా దగ్గరగా వస్తూ—

'నమస్తే! నా పేరు ప్రేమ. అదిగో ఆ ఎదురింటి పైభాగంలో వుంటున్నాము" అంది.

నేను ఆ కిటికీ వైపు చూసాను.

ఖాళీగా బోసిగా వుంది అక్కడ. ఇక్కడ నా తోటలోకి మాత్రం, హఠాత్తుగా వసంతం ప్రవేశించినట్లయి వుక్కిరి బిక్కిరి అయిపోయాను నేను.

'ఓహో! అయితే 'నీ' మీ పేరు అన్నమాట'— అని మనసులో అనుకుని "నమస్తే! నమస్తే. నా పేరు మోహన్. అదే అంటే జగన్‌మోహనరావు" అన్నాను.

"మీరు రోజూ మొక్కలకు నీళ్ళు పడుతుంటే, అదిగో ఆ కిటికీలో నిలబడి నేను 'దిగులుగా' చూస్తూ వుంటాను"— అంది ప్రేమ. ప్రక్కకు తిరిగి చూపుడు వేలితో ఆ కిటికీవైపు చూపిస్తూ.

"నేను కూడా 'నిన్ను' మిమ్మల్ని చూస్తూనే వుంటాను"— అనబోయి మరల బావుండదనుకుని తమాయించుకొని

"ఆహా... అలానా" అన్నాను అతి గంభీరంగా. పెద్దరికంగా చూస్తూ అయితే ఆ పిల్ల మహాగడుసులా వుంది.

"మీరు కూడా నన్ను రోజూ చూట్టం గమనించాను. సరే ఎలానూ మీరు గమనిస్తూనే వున్నారు కనుక, ఈరోజు మిమ్మల్ని పరిచయం చేసుకుని నా మనసులో మాట చెప్పాలని ఇలా వచ్చాను" అంది.

"ఓర్నాయనోయ్. అవురించ కుండానే ప్రేవులు లెక్కపెట్టేలా వుందే ఈ పిల్ల. ఇప్పుడీమె తన మనసులో మాట అంటూ ఏం చెప్తుంది? తోటవనంటూ వంక పెట్టుకుని, ఇలా నన్ను చూట్టం ఏ మర్యాద" అనదు కదాని మనసులో అనుకుని,

"హీ... హీ" అనే నవ్వుకు అందం అటుంచి కాస్త స్టైల్‌గా నవ్వేను.

ఆ అమ్మాయి ఓసారి సీరియస్‌గా (అచ్చం వాళ్ళమ్మా నాన్నల చూపుల్లా)

నా వైపు చూసింది. చూసి

"మీరు ఎదుట వారు మాట్లాడుతుంటే ఆ మాటలను శ్రద్ధగా వినరేమో కదూ?" . అంది సడన్‌గా.

బాప్‌రే! అనుకుని, బిక్కమొగం వేసుకుని చూసాను ఆమెవైపు.

'ఇన్నినాళ్ళు నా ఈ సాయంకాలపు చూపుల విరిపూలను, ఈ 'దబాయింపు పెత్తను' పిల్లకోసం వృథాచేసానా అనుకుని క్షణం బాధపడ్డాను'. అయితే ఆ అమ్మాయి మాత్రం

"ఈ మాటలు కూడా మీరు శ్రద్ధగా వింటున్నట్లు లేదు" అంది బుంగమూతి పెట్టుకుని.

సరే! ఆడపిల్ల ఈ పిల్లే భయం మొహమాటం విడిచి పెట్టేసినప్పుడు, మగవాడిని నాకేంటీ అనుకుని

"చూడు ప్రేమా. నీ మనసులో మాటేంటో డైరెక్ట్‌గా చెప్పేస్తావా?" అన్నాను.

గడుసు పిల్లకదా? పెద్ద ఆరిందానిలా మొహం పెట్టి



"హూ తప్పుతుందా మరి. మీరు రోజూ సాయంత్రం మొక్కలకు నీళ్ళు పడుతుంటే, అదిగో ఆ కిటికీ వెనుక నిలబడి నేను 'దిగులుగా' చూస్తూ వుంటాను, అని నేనంటే, 'ఆహా అలానా'— అన్నారు మీరు పెద్ద పోజుగా. అంతే తప్ప 'దిగులెందు'కని మీరు అడగలేదు" అంది మరల బుంగమూతి పెట్టి.

పదహారేళ్ళ పడుచుపిల్ల. విచ్చీవిచ్చని మొగలిలా ఘాటుగా వుండి దబాయిస్తుంటే, నేను కాబట్టి తట్టుకుని, నిలబడ్డాను కానీ

అదే మరో మగవాడైతే—

"రా పోదాం రూంకో; పార్కుకో" అని వుండేవాడు తప్పక.

(అయితే ప్రేమలాంటి అమ్మాయి, వేయే కలుపుతుందో, వెంపే పగులకొడ్తుందో అనేది వేరే విషయం అనుకోండి).

సరే ఇప్పుడు మాత్రం ఈ అపరిచితి, దీర్ఘకాల పరిచయస్థురాలిలా, నా ఎదుట నిలబడి నన్ను దబాయిస్తుంటే, నాకు మహా ముచ్చటగా వుంది అందుకే–

"సరే ప్రేమా. నేను మొక్కలకు నీళ్ళు పోస్తుంటే, నీకు దిగులెందుకు తల్లీ?" —అన్నాను.

"మొక్కలంటే నా కిష్టం. తోట పని చేయడమంటే సరదా నాకు"

"ఊఁ అయితే?"

"మేము మేడపైన వుంటున్నాము కదా? కనుక మొక్కలను పెంచే ఛాన్సు లేదు"

"అందుకని?"

"అందుకని నేను రోజూ సాయంత్రపు వేళల్లో వచ్చి, మీకు తోట పనిలో కాస్త సహాయం చేస్తే మీకేమైనా అభ్యంతరమా?" పాపం దబాయించి సాధించే విషయం కాదనుకున్నట్లుంది. వీలయినంత దీనంగా, జాలిగా అడిగింది.

'అమ్మో ప్రేమా! ఇదా అసలు విషయం!!' —అనుకుని—

"చాలా అభ్యంతరాలు వున్నాయి ప్రేమా!' అన్నాను.

"నిజంగానా?" — అదే జాలిగొంతుతో అడిగింది.

"అవును".

"ఏవిటవి?"

ఇలా నువ్వు (వసపిట్టలా) పూలు రాలుతున్నట్లుగా దడదడా

మాట్లాడేస్తే, నాకు తోటపని చేసుకోటం కష్టం.

"నేను కూడా చేస్తానన్నానుగా"— దడాలున అంది.

"నువ్వు కబుర్లు చెప్తూ ఎంతవరకూ చేస్తావు?"

"నేను"—

"ఉండు ఉండు ముందు నన్ను చెప్పనీయి. ఏం ఇది మొదటి అబ్జెక్షను. ఇక రెండు—

ఆంధ్రభూమి
సచిత్రవారపత్రిక

కొత్తఫీచర్

# తీరని కోరిక

• నా భార్యకు ఒక తీరని కోరిక వుండిపోయింది. పెళ్ళయిన దగ్గరనుంచీ నేను ఆమెకు ఒక ఉత్తరం కూడా రాయలేదట. నా ఉత్తరం చదువుకోవడం ఆమెకు తీరని కోరిక.

— అంటారు బి.పి.విజయరావు (హైదరాబాద్)

• అలాగే —'ఆంధ్రభూమిలో రచయిత్రిగా పేరు తెచ్చుకోవాలని వుంది'

—అంటుంది సి.అభిజ్ఞిని (విజయవాడ)

• 'నాకు పూలజడవేసుకోవాలని వుంటుంది.'

— అంటాడు ఎస్.రమాకాంత్ (వరంగల్)

—ఇవన్నీ తీరని కోరికలు. ఇటువంటి కోరికలు అందరికీ వుంటాయి. వాటిని ఆంధ్రభూమికి చెప్పుకోండి. అందంగా ప్రచురిస్తాం.

ఈ కోరికలు కార్డు మీద మాత్రమే రాయాలి

మీ 'తీరని' కోరికలు ఎడిటర్, ఆంధ్రభూమి సచిత్ర వార పత్రిక, 36 సరోజినీదేవి రోడ్, సికిందరాబాద్—500 003కి వెంటవే పంపించండి..



సంగతి

"ఈ బట్ట పీలికలు చూస్తుంటే మన రేప్ కేస్‌కి ఆధారాలు దొరికినట్టుగా వున్నాయే" డిటెక్టివ్ కపిలేశవ్ చెప్పాడు.

"సార్. మనం వెళ్తోంది టైలరింగ్ షాపుపక్కనుంచి—" సంగతి చెప్పాడు అసిస్టెంట్.

—డి.శేఖర్ (తగరపువలస)

ఇలా నువ్వు రోజూ వచ్చి, తోట పని చేస్తుంటే, నీకూ — నాకూ బావుండవచ్చుగానీ మా ఇంట్లో వాళ్ళకూ, మా ఇంట్లో వాళ్ళకూ బావుండకపోవచ్చును. అంతేకాదు ప్రక్క ఇళ్ళకు కూడా బావుండకపోవచ్చు"

"ఒక్క నిముషం!"

"లాభం లేదు. మొదట నా అబ్జెక్షన్లన్నీ విను. ఆ తర్వాత నీ ఎడ్జస్ట్‌మెంట్ల గురించి చెబ్దాగాని"— అన్నాను.

'ఓ.కే" —అంది పాపం బుద్ధిగా.

ఇక మూడోదీ అతి ముఖ్యమైన దేవిటంటే— నువ్విలా రోజూ వచ్చి, నాకు నా పనిలో సహాయం చేసావంటే— నాకు బద్ధకం వచ్చేస్తుంది. అది కాకుండా — మీరు ట్రాన్స్‌ఫర్ మీద తిరిగేవాళ్ళు. తీరా నీతో నా అనుబంధం గట్టి పడ్డాకా మీరు ట్రాన్స్‌ఫరై వెళ్ళిపోతే— నేనా ఎడబాటును భరించలేను. ఎందుకంటే స్నేహంపట్ల నా మనసు తొందరగా చలిస్తుంది, వియోగిస్తే ఆవేదనను భరించలేను. అందుకే ప్రేమా ఈ మన పరిచయాన్ని పెంచకుండా—

నీ వాకిటికీ వెనుకా నేను నా ఈ తోటలోనూ వుండిపోతే, ఇద్దరికీ మంచి ది ఏమంటావు?"— అన్నాను.

నాకు తెలుసు నేను చాలా ఫ్రీగా మాట్లాడుతున్నానని, ఎందుకో తెలియదు కానీ, ఈ అమ్మాయి, ఎప్పుడో ఎక్కడో నేను పోగొట్టుకున్న దేనిలానో అనిపిస్తోంది. అది... ఇదీ అని చెప్పుకోలేక పోతున్నాను. ఇద్దరి మధ్యా ఆలోచనా విధానం ఒక్కలాగ వుంటే— వాళ్ళ మధ్య దూరాలు దగ్గరి తనాన్నే సూచిస్తాయట! అదే మానసిక స్పర్శ అయితే మా ఇద్దరి మధ్యా అలాంటి మానసిక స్పర్శ ఏదో వుందనే అనుకోవాలి. ఇన్ని విధాల నేను ఆలోచిస్తూ నేను ప్రేమ జవాబులకోసం ప్రేమ వైపు చూసాను ప్రేమ అంది.

"మీ మొదటి అభ్యంతరానికి నా నిరభ్యంతర సమాధానం ఏవిటో తెలుసా? అంటూ పెదవుల మధ్య నవ్వును బిగించి చెప్పింది.

"వయసులో వున్న గాడిద పిల్లకూడా అందంగానే కన్పిస్తుంది అన్నట్లుగా వయసులో వున్న అమ్మాయిని కదా మరి. అందుకని నేనేం మాట్లాడినా మీ మగ మనసుకు పూలు రాలుతున్నట్లే వుంటుంది. దానికి నేనేం చేయలేను. మీ మనసును మీరు కంట్రోలులో పెట్టుకోవాలి. తప్పదు. ఎందుకంటే— నా వైపు నుండి ఎటువంటి స్పందనలూ వుండవు. సాటి మనిషితో మాట్లాడుతున్నా అనే భావం తప్ప ఇక రెండు—



## అబ్బే

రాజేశ్వరరావ్‌ని అడుగుతున్నాడొకాయన.

'మీ కొడుక్కి ఎన్నేళ్ళండీ'

'ఆరు'

'కూతురికి?'

'ఆరే'

'కవలలా?'

'అబ్బే. నా కిద్దరు పెళ్ళాలు'

—ఎస్.సుధాకర్

(బెర్హంపూర్)

ఇలారోజూ ఇక్కడకు వచ్చి తోట పని చేయటం, అదే— అది ఎంత అయినా గానీయండి. దానివలన మీ ఇంట్లో కానీ మా ఇంట్లో కానీ, చుట్టుపక్కల ఎవ్వరికి కానీ బావుండకపోవటానికి అర్ధంలేదు. కారణం మీ వయసు అరవై నా వయసు పదహారు కావటం. ఇకపోతే మూడవది అతి ముఖ్యమయినది. నేను రోజూ వచ్చి ఇలా మీకు పనిలో సహాయంచేస్తే— మీకు బద్ధకం వస్తుందన్నారు. 'తోట పనంతా నేను చేస్తాను. మీరు హాయిగా కూర్చోండని నేను చెప్పటం లేదు. మీరు చెప్పినట్లుగా నేను పూలు రాలుతున్నట్లుగా కబుర్లు చెప్తూ కొద్ది పని మాత్రం చేస్తాను. నాకు ఇక్కడ కావలసినది తోటని ఎంజాయ్ చేయటం, ఒకవేళ రేపెప్పుడైనా నేను రాకపోయినా నేను చేసిపెట్టే ఆ కాస్త పనీ, మీరే చేసుకోవటంలో మీకేం శ్రమవుండదు. ఇక స్నేహమంటారూ—

"నా కొరకు చెమ్మగిల్లు ఒక్క నయనంబు లేదు"— లాంటి బతుకు నాది మా తల్లిదండ్రుల విపరీతమైన క్రమశిక్షణ మూలంగా, నాకు ఫ్రెండ్స్ లేరు. దానికి తోడు తరచూ ట్రాన్స్‌ఫర్, అవటం మూలంగా నాకు. జ్ఞాపకానికి మిగిలిపోయే స్నేహితులు లభించలేదు. ఇకపోతే మీ వరకూ, మీ పరిచయం వల్ల మీ వయసు నాకు పెద్ద ప్లస్ పాయింట్. మీ దగ్గరకు రావటానికి మా వాళ్ళు. నాకు అభ్యంతరాలు పెట్టరు. ఇక ఎడబాటంటారా? ఏది మాత్రం శాశ్వతం? అపురూపమైన వెప్పుడూ, శాశ్వతంగా వుండవు. శాశ్వతమైనవి అపురూపమని పించవు. నే బతికిన బతుకు వివరికంటా, ఈ స్నేహ మాధుర్యం లభించకపోవచ్చునేమో అనుకుని, అసలు స్నేహమాధుర్యాన్ని స్పర్శించకపోవటం అనేది వుంది చూసారూ అది...

జీవనకావ్యంలో మాధుర్యపు పుటల్ని స్లిప్ చేసి రససిద్ధిని జారవిడుచుకోవటమే అవుతుంది. ఈ స్నేహం నాలుగు క్షణాలదే అవుతే అవ్వనీయండి. ఇప్పుడు ప్రోది చేసుకున్న ఈ జ్ఞాపకాల అనుభూతి ఘని ముందు బతుకంతటికీ సరిపడదా బతకటానికి?"

ఇదీ ఇదే ఆమె చెప్పింది. ఇక నేనేమి మాట్లాడనూ? నాకంటే చిన్నపిల్ల నాకన్నా అనుభవజ్ఞురాలిలా మాట్లాడుతోంది. నేను మాత్రం ఎందుకు కాదనాలి? నేను ఉద్యోగంలో వున్నంత వరకూ, నా భార్యాబిడ్డలు నాపై అమిత ప్రేమను వర్షించేరు. నేను రిటైరు అయిన తర్వాత నాకెక్కడ సేవలు చేయవలసి వస్తుందనుకున్నదో యేమో— ముందు జాగ్రత్తకోసం అన్నట్లుగా నాకన్నా ముందుగా, నన్ను ఒదిలేసి పై లోకానికెళ్ళిపోయింది నా అర్ధాంగి, ప్రావిడెంటు ఫండు చేతికి వచ్చేవరకూ పిల్లలు కంటి పాపలా చూసుకున్నారు. డబ్బుచేతికి వచ్చాకా, పండుటాకుని మూలకు పూడ్చేసినట్లుగా ఈ తోటలో ఈ మూల గదికి పరిమితం చేసేసారునన్ను. ఇప్పుడిటువంటి ఒంటరి జీవితంలోకి సాయంకాలపు ఉషలా ఈ ప్రేమ వస్తానంటోంది. కాదని నేనెందుకనాలి? నిజం చెప్తే ఈ కాస్సేపు ఈ అమ్మాయితో మాట్లాడుతుంటే నా మనస్సుకు హాయిగా వుంది. ఇంతకాలపు నా ఒంటరి తనానికి విముక్తి లభించినట్లు అనుభూతించాను. పరవశంగా ప్రేమకు అనుమతిచ్చాను. అదిగో అలా మొదలైంది మా స్నేహం. రోజులు గడిచే కొద్దీ, మా స్నేహం గాఢమై, ప్రేమ అర్ధమవుతోంది. అర్ధమైన కొద్దీ ప్రేమ పట్ల జాలీ ఆత్మీయతా పెరిగాయి. ప్రేమ గురించి నాకు తెలిసింది ఇది.


ప్రేమ తండ్రికి, మొదటి భార్య కూతురు ప్రేమ. ప్రేమ తల్లిని పెండ్లిచేసుకోకముందే, ఇప్పటి భార్యను ప్రేమించాడు. అయితే అతని తల్లిదండ్రులు డబ్బుకోసం, ప్రేమ తల్లిని బలవంతంగా పెండ్లి చేసారు. ప్రేమ పుట్టిన ఆరు సంవత్సరాలకు ప్రేమ తల్లి మరల గర్భవతి అయింది. కాన్పులో ప్రేమ తల్లీ పుట్టిన బిడ్డా చనిపోయారు. అంతవరకూ, పెండ్లి చేసుకోకుండా వున్నా ప్రేయసిని, అప్పుడు పెండ్లి చేసుకున్నాడు ప్రేమ తండ్రి. తనకోసం అంతకాలం ఆగిన రెండవ భార్య పట్ల కృతజ్ఞతతో ఆమెమాటను కాదనడు ప్రేమ తండ్రి. అయితే ప్రేమ మారుటి తల్లి ప్రేమను ఆదరించలేదు. అలాని నిరాదరణా చూపలేదు. ప్రేమా వాళ్ళింట్లో సోఫాసెట్టువుంది. గాడ్రెజ్ వుంది. ఫ్రిజ్ వుంది. డైనింగ్ టేబుల్ వుంది. ఇంకా చాలా చాలా వస్తువులున్నాయి. వాటితో పాటుగా ఆ ఇంట్లో ప్రేమా వుంటోంది. వస్తువెప్పుడూ వస్తువులానే వుండిపోతుంది గానీ, పక్క వస్తువులతో స్నేహాలు వుండవు. ప్రేమకీ అలానే వుంది తల్లిదండ్రులతో, అందుకే ప్రేమ, ఆత్మీయతకోసం, చిన్నలాలింపుకోసం అలమటించి పోతోంది. ఇప్పుడు ఆమె పోగొట్టుకున్నదీ దొరకనిదీ కావాలనుకున్నదీ అన్ని నానుండి పొందుతోంది. అంత మాత్రాన నన్నే పెండ్లి చేసుకుని నాతోనే వుండిపోవాలనుకోవటం సరిఅయిన ఆలోచన కాదు. పది రోజుల క్రితం వరకూ మామూలుగానే ప్రవర్తించేది. మరి పది రోజుల క్రితం ఏమయిందో నాకు తెలియదు కానీ ఆరోజు సడన్‌గా వచ్చి,

"మీరు నన్ను పెండ్లి చేసుకుంటారా?" అని అడిగింది.

"ఇదేం జోకు" అన్నాను.

"జోకు కాదు నిజంగానే అడుగుతున్నాను. మీరు నన్ను పెండ్లిచేసుకుంటారా? అదీ వీలయినంత తొందరలో అంది".

"ఈ నీ ధోరణి ఏవిటో నాకర్ధంకావటం లేదు. అసలేమైందీ చెప్పవూ? ఇంట్లో యేమన్నా అన్నారా? నీకిష్టంలేకుండా పెండ్లి చేయదలచుకున్నారా చెప్పు ప్రేమా చెప్పు"— ఊహూ. ఎంత లాలించినా అసలు విషయం చెప్పటంలేదు. ఇప్పుడా అమ్మాయినుండి ఒక్కటే ప్రశ్న ఎదుర్కొంటున్నాను ప్రతిరోజూ.






## సెంటిమెంట్

కమలహాసన్, రజనీకాంత్‌ల తర్వాత తమిళనాడులో మంచి ఫాలోయింగ్ వున్న యంగ్ హీరో మోహన్‌కు ఓ చిత్రమైన సెంటిమెంట్ వుంది. తనతో తెలుగులో నిర్మించే స్ట్రెయిట్ చిత్రం తప్పకుండా ఫెయిల్ అవుతుందని ఆ హీరో సెంటిమెంట్. తూర్పువెళ్ళే రైలు, స్రవంతి, ఆలాపన, చలాకీచెల్లెమ్మ, పోలీస్ రిపోర్టు చిత్రాలు ఇందుకు నిదర్శనం. అయితే మోహన్ డబ్బింగ్ చిత్రాలు మాత్రం ఆంధ్రా అంతటా సూపర్ హిట్ అయిన సందర్భాలు ఎన్నో!

—వెంకటరావు

దానికి జవాబు నాదగ్గరలేదు. వుండదు కూడా. అయితే ఈ విషయం ప్రేమ ఎందుకు గ్రహించటంలేదో నాకు అర్థం కావటంలేదు. అందుకే ఇప్పుడు ప్రేమ వస్తుందనుకున్నా, సాయంత్రం అవుతుందన్నా నాకు భయమేస్తోంది. పోనీ ప్రేమ తల్లిదండ్రుల దగ్గరకు వెళ్ళి అసలు విషయం అడుగుదామంటే—

ఈ ఒకటిన్నర సంవత్సరంలో వాళ్ళు ఎప్పుడూ నాతో మాట్లాడలేదు. అట్లాంటిది ఇప్పుడు నేను వెళ్ళి 'ఇదీ విషయం. అసలేం జరిగిందీ—' అని అడిగితే వాళ్ళు సరిఅయినా సమాధానం చెప్తారా? నాకు నమ్మకం లేదు. పోనీ ఉత్తరం ద్వారా ప్రేమ విషయం తెలుపుతే? అదీ లాభం లేదు. ఆ ఉత్తరం చదివి, అపార్థం చేసుకుని, ప్రేమకు ఈ కాస్త స్వేచ్ఛకూడా లేకుండా చేస్తే? మొట్టమొదటి సారిగా అనుకున్నాను.

ప్రేమ నాకు పరిచయం అవకుండా వుంటే బావుండేదని, అయితే స్నేహం గొప్పది. ఒక చిన్న సమస్య వచ్చిందని ప్రేమను దూరం చేసుకునే శక్తి నాకులేదు. మరి ఎలా? ఎలా?? ఎలా??? నాకు రోజంతా ఇదే ఆలోచన అయిపోయింది. అదిగో గేటు శబ్దమౌతోంది. ప్రేమ వస్తోందన్న మాట. నేను అనవసరంగా అధికమైన గంభీరతను ప్రదర్శిస్తూ సీరియస్‌గా మొక్కలకు నీళ్ళు పోయసాగాను.

"లైఫ్ ఈజ్ ఎ డ్రామా. ప్లే యువర్ పార్ట్ విత్ కేర్"— అని షేక్స్‌పియర్ అన్నట్టుగానే ప్రవర్తిస్తున్నారుగానీ, ఈరోజు తప్పక నా ప్రశ్నకు జవాబు చెప్పితీరాలి. మీరు నన్ను పెండ్లి చేసుకుంటారా? లేదా?"— నా వెనుక నిలబడి గంభీరంగా అడుగుతోంది ప్రేమ. ఇక తప్పదు. వినపడనట్లు నటించే పరిస్థితి లేదే' అనుకుంటూ ప్రేమ వైపు తిరిగాను.

ప్రేమ ఈరోజు చాలా సీరియస్‌గా వుంది. తానింతకు ముందే ఒక నిర్ణయానికి వచ్చేసినట్లుగా వుంది. ఆ ముఖంలోని భావం చూస్తుంటే. సరే చూద్దాం అనుకుని— "నన్ను పెండ్లి చేసుకుని ఏం చేస్తావు ప్రేమా?" అని అడిగాను.

"మీకు రోజూ ఉదయం లేవగానే టీ చేసి ఇస్తాను. మీకు స్నానానికి నీళ్ళు కాస్తానూ, వంట చేస్తాను. మీ గది శుభ్రంగా పెడ్తాను. తోట పనిలో సహాయం చేస్తాను".

నాకు నవ్వొచ్చింది. చాలా చిన్ని పాపలా అన్పిస్తోంది ఈక్షణాన ప్రేమ.

"నువ్వు చేసిపెట్టే ఈ పనులు నా అంతట నేను చేసుకోగలను. లేదంటే డబ్బిస్తే పనివాళ్ళు కూడా ఈ పనులు చేస్తారుగా ప్రేమా. ఈ మాత్రం కోసం నిన్ను పెండ్లి చేసుకోవాలా?"

పనివాళ్ళు చేసే పనుల్లో ప్రేమ వుండదు"— కోపంగా చెప్పింది.

"ఏ ప్రేమ వుండదూ? ప్రేమ అనే అమ్మాయా? లేక మనసు నుండి మనసుకు లభించే ప్రేమనా? నువ్వు నాకు ఏ ప్రేమను ఇస్తావు ప్రేమా? స్పర్శ తెలిసిన ప్రేమనా? లేక స్పర్శ తెలియని ప్రేమనా?"

"అంటే?"— చాలా అమాయికంగా అడిగింది.

"అంటే నీకు నిజంగా 'స్పర్శ తెలిసిన ప్రేమ' అంటే తెలియదా?"

"తెలియదు".

"అలా అయితే నీవింకా పెండ్లి చేసుకోవటానికి అర్హురాలవు కాదు".


"ఎందుకూ? అయినా ఇదంతా నాకు తెలియదు. మీరు నన్ను పెండ్లి చేసుకుంటారా లేదా చెప్పండి" — నిలదీస్తున్నట్లుగా అడిగింది.

"స్పర్శ తెలియని ప్రేమా, ఆ ప్రేమకోసం పెళ్ళీ నాకొద్దు. ఐయామ్ సారీ ప్రేమా?"

అంతే. ప్రేమ కళ్ళనుండి జలజలా కన్నీళ్ళు ముత్యాల వానలా రాలసాగాయి. ఏడుస్తూనే ప్రేమ అంది, "మా నాన్నగార్కి ట్రాన్స్‌ఫరైంది. మేమిక్కడ నుండి వెళ్ళిపోతాము ట. ఇక్కడినుండి వెళ్ళిపోతే, కొత్త వూరులో మీలాంటి ఒకరు వుంటారో లేదో తెలియదు.

ఒకవేళ అక్కడెవరూ పెద్దవాళ్ళు లేకుంటే, నాకీ మాత్రం స్వేచ్ఛ కూడా దొరకదు. నాకు ప్రేమ కావాలి. ఆదరణ కావాలి. ఆత్మీయత కావాలి. ఇవేవీ లేని జీవితం నాకొద్దు నేను చచ్చిపోతాను. నాకు చచ్చిపోవాలని వుంది".

ప్రేమ సడన్‌గా క్రింద కూర్చుని, మోకాళ్ళలో తల దూర్చుకుని వెక్కి వెక్కి ఏడ్వసాగింది హృదయవిదారకంగా. నాకేం చేయాలో అర్థంకావడంలేదు. ప్రేమను లేవతీసి, నా వృద్ధ హృదయానికి హత్తుకుని ఓదార్చాలా?



### భారం

"ఇక నావల్లకాదే. భారాన్ని మోయలేను."

"అలా డీలా పడిపోతే ఎలా? సంసారం అన్నాక ఆ మాత్రం బరువు బాధ్యతలు మోయాలి మరి—"

"నేనంటుంది ఆయన బరువు గురించి—" వివరించింది.

—డీవిస్కేఆర్
(తగరపువలస)

'నీకు నేను సంపూర్ణమైన ప్రేమను అందిస్తానని'— అంటే... అసలు ప్రేమంటే ఏం తెలుసునని?

స్పర్శ తెలిసిన ప్రేమంటే ఏవిటనే ఈ అమ్మాయిని ఎలా ఓదార్చి పంపాలి? సున్నితంగా మమకారంగా చెప్తే వినేలా లేదు. అందుకే నేను ఈ క్షణంలో కాస్త గట్టిగా వుండాలి. తప్పదు. అందుకే

"ఛీ ప్రేమా! లంగరు దించేయబోతున్న ఈ సమయంలో నీ జీవన నావలోకి నిన్నాహ్వానించి నీ బరువు నేను మోయలేను. ఐయామ్ సారీ ప్రేమా"

కాస్త కఠినంగానే అన్నాను.

విస్సున లేచి చూసింది ప్రేమ. కోపంగా నా వైపు చూసి విసవిసా నడిచి వెళ్ళిపోయింది. నా తోటలోంచి కానీ నా మనసు నుండి మాత్రం కాదు. ఆమె ముందుకు వెళ్ళిపోతోంది.

మనసును ఎవరో లాక్కుపోతున్నట్టు అనిపించింది!

ప్రేమకి స్పర్శలేకపోతే ఇలా ఎందుకు అనిపిస్తుంది?

అప్పటికే ఆమె కనుచూపుమేర దాటిపోయింది.

శూన్యం!

అంతా శూన్యం!!

*

---



## దోష ప్రచారం

మీనాక్షి శేషాద్రి నటించే ప్రతి చిత్రం ఫ్లాప్ అవుతుందని బొంబాయి సినీ పరిశ్రమలో ఒక పుకారువుంది. తనంటే గిట్టని వాళ్ళు పనికట్టుకుని ఈ ప్రచారం చేస్తున్నారని వాపోతూ కథానాయిక మీనాక్షి శేషాద్రి నేను నటించిన అనేక చిత్రాలు సూపర్ హిట్ అయ్యాయి. నటులన్నాక జయాపజయాలు తప్పవు కదా! సూపర్‌స్టార్ అమితాబ్ బచ్చన్ సినిమాలు కూడా కొన్ని ఫెయిల్ అయినవి వున్నాయి. అయితే అమితాబ్ మంచి నటుడు కాదా? అతన్ని మించిన మరో హీరోని హిందీలో చూపెట్టండని సవాల్ చేస్తుంది దక్షిణాది నటి మీనాక్షి శేషాద్రి.

—వెంకటరావు

